# 11th India-Finland Foreign Office Consultations

November 24, 2021

## భారత్-ఫిన్లాండ్ 11వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

నవంబర్ 24, 2021

1. భారత్ మరియు ఫిన్లాండ్ మధ్య 11వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2021 నవంబర్ 23న హెల్సింకీలో జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ (పశ్చిమ) శ్రీమతి రీనత్ సంధు నేతృత్వం వహించారు అలాగే ఫిన్నిష్ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని శాశ్వత సెక్రటరీ శ్రీ మాటీ ఆంటోనెన్ సారథ్యం వహించారు.

2. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, న్యాయ పాలన అలాగే మానవ హక్కుల పట్ల గౌరవం అనే ఉమ్మడి విలువల ఆధారంగా భారత్ మరియు ఫిన్లాండ్ హృదయపూర్వక మరియు స్నేహపూర్వక సంబంధాలను పంచుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ మరియు ప్రధాని సానా మారిన్ మధ్య 2021 మార్చి 16న జరిగిన వర్చువల్ సదస్సు, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి దోహదం చేసింది.

3. వాణిజ్యం మరియు పెట్టుబడులు, సైన్స్ & టెక్నాలజీ, విద్య, డిజిటైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, ఇన్నోవేషన్, సుస్థిరాభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ ఇంకా పునరుత్పాదక ఇంధనం వంటి విభిన్న రంగాల్లో మన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంతో సహా మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటి పైనా చర్చించేందుకు ఈ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు ఒక అవకాశాన్ని అందించాయి. వర్చువల్ సదస్సు జరిగిన నాటి నుంచి నెలకొన్న పురోగతిని ఇరు పక్షాలు సమీక్షించాయి అలాగే వృత్తి విద్య, అంతరిక్షం, స్టార్టప్స్, ఆరోగ్యం మరియు ఔషధాలు వంటి కొత్త రంగాల్లో సహకారాన్ని అన్వేషించేందుకు కూడా అంగీకారం కుదిరింది.

4. భారత్‌లో 100కు పైగా ఫిన్నిష్ కంపెనీలు అలాగే ఫిన్లాండ్‌లో 30కి పైగా భారతీయ కంపెనీలు కార్యకలాపాలను నిర్వహిస్తూ, ఇరు దేశాల్లో ఒకరికొకరి ఆర్థిక వ్యవస్థలకు గణనీయమైన తోడ్పాటును అందిస్తున్న విషయాన్ని ఇరు పక్షాలు గుర్తించాయి. భారత్‌లో అమలవుతున్న మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి ఫ్లాగ్‌షిప్ పథకాల్లో పాలుపంచుకోవాల్సిందిగా ఫిన్నిష్ కంపెనీలను భారతీయ పక్షం ఆహ్వానించింది.

5. ముఖ్యంగా విద్యార్థులు మరియు వృత్తి నిపుణుల విషయంలో ఇరు దేశాల మధ్య రాకపోకలు మరింత పెరగాల్సిన అవసరంపై ఇరు పక్షాలు చర్చించాయి. ఈ నేపథ్యంలో, భారత్ మరియు ఫిన్లాండ్ మధ్య నేరుగా విమాన ప్రయాణాలను పునరుద్ధరించేందుకు అవకాశం కల్పించే ఉద్దేశంతో ఇటీవలే కుదుర్చుకున్న ఎయిర్ బబుల్ ఒప్పందం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు.

6. కోవిడ్-19 పరిస్థితులపై అలాగే ఇరు దేశాల్లో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంపై ఇరు పక్షాలు చర్చలు జరిపాయి. వాతావరణ మార్పు (క్లైమేట్ చేంజ్) ఇంకా 2030 సుస్థిరాభివృద్ధి లక్షాల (ఎస్‌డీజీ) అజెండాకు సంబంధించిన అంశాలు కూడా చర్చల్లో చోటుచేసుకున్నాయి.

7. భారత్ యొక్క 75వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఫిన్నిష్ పక్షం భారత్‌కు శుభాకాంక్షలు తెలిపింది అలాగే ఈ మహత్తర సందర్భాన్ని పురస్కరించుకుని చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తాము ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

8. ఆఫ్ఘనిస్థాన్, ఇండో-పసిఫిక్, ఇండో-యూరోపియన్ యూనియన్ (ఈయూ) భాగస్వామ్యం, ఆర్కిటిక్ మరియు అంటార్కిటికా ప్రాంతాల్లో ఇంకా కాప్-26లో సహకారంతో సహ్ పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఐక్యరాజ్యసమితి (యూఎన్) మానవ హక్కుల మండలి (2022-2024)లో తమ పదవీ కాలం సమయంలో అలాగే ఇతర బహుళపక్ష వేదికల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

9. ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ పెక్కా హావిస్టోను కూడా సెక్రటరీ (పశ్చిమ) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న సానుకూల ధోరణిపై చర్చించడంతో పాటు ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

**హెల్సింకీ**

**నవంబర్ 23, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.